**విజయవాడ నగర పోలీస్ కమీషనర్ కార్యాలయము**

**పత్రికా ప్రకటన** **తేది.23-02-2017.**

# పరీక్షా కేంద్రాల వద్ద "144వ సెక్షన్" అమలు

విజయవాడ నగర పోలీస్ కమీషనరేట్ నందు ఒన్ టౌన్, టూ టౌన్, గవర్నర్ పేట, సూర్యారావు పేట, యస్.న్.పురం, కృష్ణలంక, మాచవరం, పటమట, పెనమలూరు, ఉంగుటూరు, ఇబ్రహీమ్ పట్నం, భవానీపురం, అజీత్‌సింగ్ నగర్, మరియు నున్న పోలీస్‌స్టేషన్‌ల పరిధిల్లో మొత్తం 93 కేంద్రాల్లో ది.26.02.2017న ఉదయం 10.00 గంటల నుండి మధ్యహ్నం 12.30 గంటల వరకు ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ వారి ఆధ్వర్యంలో (ఎ.పి.పి.యస్.సి) గ్రూప్-2 సర్వీస్ కమీషన్ స్క్రీనింగ్ పరీక్ష జరుగనున్నాది.

ఈ పరీక్ష నిర్వహణ సందర్భంగా ఎటువంటి అవకతవకలు మరియు అంవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా పరీక్షల నిర్వహణ ప్రశాంతంగా జరిగేందుకు ముందస్తు భద్రతా చర్యల్లో భాగంగా విజయవాడ పోలీస్ కమీషనర్ మరియు మెట్రోపాలిటన్ ప్రాంత అదనపు జిల్లా మెజిస్ట్రేట్ శ్రీ డి.గౌతమ్ సవాంగ్ ఐ.పి.యస్. గారు కమీషనరేట్ పరిధిలో వాత్ర పరీక్షలు జరుగబోవు కేంద్రాల వద్ద **ది.26.02.2017న '144(2) సి.ఆర్.పి.సి. సెక్షన్'** అమలుకు ఉత్తర్వులు జారీ చేయడం జరిగింది.

"144వ సెక్షన్" అమలులో ఉన్న సమయంలో పరీక్షలు జరుగు కేంద్రం వద్ద 250 మీటర్ల పరిధిలో ఐదుగురు లేదా అంతకుమించి ఎక్కువ మంది జనం గుమిగూడరాదు మరియు కర్రలు లేదా ఎటువంటి అయుధాలు, రాళ్ళు పట్టుకుని తిరుగరాదు.

--xx--